ముగిసిన నామినేషన్ల పరిశీలన

- మిర్యాలగూడలో 12, నాగార్జున సాగర్‌లో ఏడు, దేవరకొండలో ఐదు తిరస్కరణ

మిర్యాలగూడ : మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గానికి మొత్తం 45 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 12మంది నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ బి.చెన్నయ్య సోమవారం తెలిపారు. 33మంది అభ్యర్థు నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కాగా నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని ఎన్నికల జనర్ అబ్జర్వర్ అవినాష్ చంపావత్ పరిశీలించారు.

తిరస్కరణకు గురైన అభ్యర్థులు వీరే..

డబ్బికార్ మల్లేషం, బత్తుల మాధవి, జాడి రాజు, సత్యనారాయణ జవ్వాజి, మెరుగు వసంత్‌కుమార్, ఎన్.అన్నపూర్ణ, పి.అనిల్, సపావత్ మధు, మహిధన్ వడ్లమూడి, ఎం.అశోక్‌కుమార్, రేపాల శ్రీనివాస్, చందాల సందానందం ఉన్నారు. కాగా మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ తన నామినేషన్ పత్రాల్లో సంతకాలు చేయకపోవడంతో ఆయన నామినేషన్ తిరస్కరణకు గురికావడం విశేషం.

నాగార్జున సాగర్‌లో ఏడు..

నిడమనూరు : నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి స్వీకరించిన నామినేషన్లలో 28 నామినేషన్లలో 21 మందివి సక్రమంగా ఉండగా ఏడు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల అధికారి జే శ్రీనివాస్ సోమవారం ప్రకటించారు.


మిర్యాలగూడ ఆర్ఓ కార్యాలయంలో అభ్యర్థుల నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

తిరస్కరణకు గురైన అభ్యర్థులు వీరే..

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, పులిమాల కృష్ణారావు(బీఎస్‌పీ), సిలుముల గోపి(విద్యార్థుల రాజకీయ పార్టీ), అనిల్‌రెడ్డి కనుకుంట్ల (జన శంఖారావం పార్టీ), స్వతంత్రులు కమ్మ జనార్దన్, బనావత్ బాలునాయక్, ఈసం నాగార్జునలు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులుగా తండ్రి,కుమారులు కుందూరు జయవీర్, కుందూరు జానారెడ్డి నామినేషన్ వేశారు. బీ ఫామ్ కుందూరు జైవీర్‌కు ఇచ్చారు. అయినా జానారెడ్డి వేసినా నామినేషన్‌లో ఒక్కరే ప్రతిపాదించడంతో తిరస్కరణకు గురైంది.

దేవరకొండలో ఐదు నామినేషన్లు..

దేవరకొండ అసెంబ్లీ స్థానానికి ఐదు నామినేషన్లు సోమవారం చేపట్టిన పరిశీలనలో తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరాములు తెలిపారు. మొత్తం 18 మంది అభ్యర్థులు 34 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. కాగా స్క్రూట్నిలో వివిధ కారణాలతో ఐదు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు అధికారులు వెల్లడించారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన రమావత్ శ్యామల నామినేషన్‌కు సంబంధించి ఏ, బీఫారాలను నామినేషన్ పత్రాలతో జతపరచకపోవడంతో ఆమె నామినేషన్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. గణసురక్ష పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నేనావత్ నరేశ్ నామినేషన్‌కు సంబంధించి అన్ని అంశాలను పూరించకపోవడంతో నామినేషన్ తిరస్కరించారు. జన శంఖారావం పార్టీ అభ్యర్థి బాలు వడ్త్య దాఖలు చేసిన నామినేషన్ పత్రాలలో పది మంది ప్రతిపాదకుల సంతకాలు లేకపోవడంతో నామినేషన్‌ను తిరస్కరించారు. యుగతులసి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన హరి రూడావత్ సమర్పించిన నామినేషన్ పత్రాలలో పదిమంది ప్రతిపాదకుల సంతకాలు లేకపోవడంతో తిరస్కరించినట్లు తెలిపారు. అలాగే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తేజావత్ తిరుపతికి స్థానికంగా ఓటు లేకపోవడంతో ఆయన నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఈనెల 15న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం దేవరకొండ అసెంబ్లీ స్థానానికి బరిలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ఖరారు కానుంది.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


క్యాంప్ గ్రౌండ్‌లో క్రీడాకారులతో మాట్లాడుతున్న సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి


రైతుబజారులో కూరగాయల విక్రయదారులను ఓటు వేయమని అభ్యర్థిస్తున్న జూలకంటి

- మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : స్థానికుడైన తనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో వాకర్స్‌ను, ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులను, రైతుబజార్‌లోని కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువులు విక్రయించే వారిని కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టు నాయకులు అసెంబ్లీకి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరికైనా వెళ్లి నిధులు మంజూరు చేయించే సత్తా ఉందని, ఒకసారి అవకాశం కల్పించి ఆదరించాలని కోరారు. రైతుబజార్, ఇండోర్‌స్టేడియం తానే మంజూరు చేయించానని, తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశు రాములు, వదూద్, పల్లా భిక్షం, దేవయ్య, శివ, రామారావు పాల్గొన్నారు.

‘మీ ఆడబిడ్డగా ఆదరించండి’

పెద్దవూర, గుర్రంపోడు : మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించండి.. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే చూపిస్తా అని బీజేపీ అభ్యర్థికంకణాల నివేదితారెడ్డి అన్నారు. సోమవారం పెద్దవూర , గుర్రంపోడు మండలాల్లోని పలు గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ పానుగోతు రవినాయక్, వెంకటనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, నర్సింహా, శంకర్, దేవ్‌సింగ్, శంకర్‌రెడ్డి, ఏడుకొండలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుతో అన్ని వర్గాల అభివృద్ధి


ఆమనగల్లులో ప్రచారం నిర్వహిస్తున్న బీఎల్ఆర్

వేములపల్లి : కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అన్నివర్గాలు అభివృద్ధి చెందుతాయని మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ 9ఏళ్ల పాలనలో రాష్ట్రంలో గుండాయిజం, భూకబ్జాలు, అరాచకం పెరిగాయన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం బీఆర్ఎస్ నాయకులకే అందుతున్నాయే తప్ప పేదలకు అందడం లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, ఎంపీపీ సునీత, సర్పంచ్ ఝాన్సీ, ఎంపీటీసీ వీరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కాంతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, నాయకులు స్వరాజ్యలక్ష్మి, కృపయ్య, సందీప్, అబ్రహం, ప్రవీణ్, చొక్కాగౌడ్, రవీందర్‌రెడ్డి, శ్రీను, మధు, శ్రీను, చంటి తదితరులు పాల్గొన్నారు.

పవర్ ప్లాంట్‌లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు

- మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ : యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం దామరచర్ల మండలంలోని పుట్టలగడ్డ, తూర్పుతండా, పడమటితండా, తిమ్మాపురం, గాంధీనగర్, కల్లెపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రగతి యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గిరిజన మహిళలు సాంప్రదాయల దుస్తులు ధరించి నృత్యాలు చేస్తూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా భాస్కర్‌రావుకు అభిమానులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పవర్‌ప్లాంట్ ఇక్కడ నెలకొల్పడానికి తాను కృషి చేశానన్నారు. దీంతో వేలాది మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం అందించడంతోపాటు భూనిర్వాసితుల హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాం నాయక్, వైస్ ఎంపీపీ సైదులురెడ్డి, ఏఎంసీ చైర్మన్ బుచ్చయ్య, వైస్‌చైర్మన్ వీరకోటిరెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రంలోని పేదల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంతోపాటు ఆయా మండలాల్లోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 200మంది కార్యకర్తలు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అంజన్‌రాజు, వినాయక్ రావు, లింగయ్య, శ్రీకాంత్, మల్లయ్యయాదవ్, లక్ష్మయ్య , మట్టయ్య, పాల్గొన్నారు.


దామరచర్లలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న భాస్కర్‌రావు


గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నల్లమోతు సిద్ధార్థ


ప్రచార ర్యాలీలో పాల్గొన్న మహిళలు

బీఆర్ఎస్‌లో చేరిక

పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం న్యాయవాది కాశీమల్ల సుధీర్‌తోపాటు మరో 20మంది బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌కుమార్, చంటి, వినోద్, రమేష్, ప్రశాంత్, రాము, విజయ్, నాగరాజు, నవీన్, ఫణి, ప్రశాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

త్రిపురారం : మండలంలోని సత్యంపాడు తండా, ఇస్లావత్ తండాలకు చెందిన 50కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి కాంగ్రెస్‌లో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పెద్దవూర: మండలంలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ వాసుదేవుల జితేందర్‌రెడ్డి సోమవారం నాగార్జునసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు బీజేపీ బీఆర్ఎస్‌లకు చెందని పలువురు చేరగా వారికి జైవీర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీకి చెందిన మద్దుకూరి రాంబాబు బీఆర్ఎస్ పార్టీని వీడి సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. నాగార్జునసాగర్‌లోని జానారెడ్డి నివాసంలో అభ్యర్థి జైవీర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

మైనార్టీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట

త్రిపురారం : రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని గిరిజన సహకారం అభివృద్ధి సంస్థ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో త్రిపురారం, మాడుగులపల్లి మండలాల మైనార్టీ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ నాయక్ మాట్లాడారు. . వచ్చే ఎన్నికల్లో మైనార్టీలు బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్, త్రిపురారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ ఖాసీం, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలి

నార్కట్‌పల్లి: ఆరబెట్టిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని డీఆర్‌డీఓ కాళిందిని అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యతతో కూడిన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం కొనుగోలుతో పాటు రైతుల వివరాలు త్వరగా ట్యాబ్‌లో నమోదు చేసి బిల్లు అందించాలన్నారు. ఆమె వెంట ఏపీఎం డి.మైసేశ్వర్‌రావు, సీసీ డి.రమాదేవి, సీబీఓ సత్తిరెడ్డితో పాటు కమిటీ సభ్యులు, రైతులు ఉన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ కాళిందిని

నిజాం పాలనకు చరమగీతం పాడాలి

డిండి : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్న నిజాం పాలనకు చరమగీతం పాడాలని దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కామేపల్లి, టి.గౌరారం, ఖానాపూర్, బొల్లనపల్లి, చెర్కుపల్లి, బొగ్గులదోన, ప్రతాప్‌నగర్, గోనబోయనపల్లి, ఎర్రారం ఉమ్మడి గ్రామపంచాయతీల్లో నిర్వహించిన ప్రచారం సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకుడు పల్లా నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

చింతపల్లి : మండల పరిధిలోని తక్కెళ్లపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు సోమవారం దేవరకొండ అభ్యర్థి బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, యాదగిరి, నర్సింహారెడ్డి రామస్వామి, రవి పాల్గొన్నారు.

ఫిట్స్‌తో వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి : ఫిట్స్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టులో చోటుచేసుకుంది. నార్కట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని నాగోల్ సమీపంలో గల అలకాపురి కాలనీకి చెందిన కారు డ్రైవర్ గొడుగు ప్రశాంత్ (25) అనారోగ్యానికి గురికావడంతో చెర్వుగట్టు గ్రామంలో గల శ్రీపార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయానికి వచ్చాడు. కోనేరులో స్నానం చేస్తుండగా ప్రశాంత్‌కు ఫిట్స్ రావడంతో కోనేరులోనే పడి చనిపోయాడు. మృతుడి తండ్రి గొడుగు రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నార్కట్‌పల్లి ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

సీఎం సభను విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : హాలియా పట్టణంలో మంగళవారం నిర్వహించనున్న సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీశ్రీనివాస ఫంక్షన్‌హాల్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, నియోజకవర్గ సమన్వయ కర్త కడారి అంజయ్య యాదవ్, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, ఎంపీపీలు భగవాన్ నాయక్, సుమతి పురుషోత్తం, జెడ్పీటీసీ సూర్య భాషానాయక్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే సాగర్ అభివృద్ధి

హాలియా : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధి ఎంతో జరిగిందని, గత 40ఏళ్లు పాలించిన కుందూరు జానారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ పేర్కొన్నారు. హాలియా పట్టణంలో మంగళవారం నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను సోమవారం ఆయన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గురువయ్య, సంపత్‌కుమార్, మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎంపీపీలు భగవాన్‌నాయక్, సుమతిపురుషోత్తం, నాయకులు ఉన్నారు.

పెట్రోల్ బంక్‌లో చేతివాటం

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పైలాన్‌కాలనీలోని ఆదిత్య పెట్రోల్ బంక్‌లో వర్కర్లు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సోమవారం సాగర్ డ్యాం ఎస్‌పీఎఫ్(ప్రత్యేక రక్షణ దళం) ఆర్ఐ భాస్కర్ రెడ్డి ఆ బంక్‌కు వెళ్లి తన ద్విచక్రవాహనంలో రూ.650 పెట్రోల్ పోయమని చెప్పాడు. ఆ బంక్‌లోని వర్కర్ ఒకరు అతడిని మాటల్లో పెట్టి మరో వర్కర్ పెట్రోల్ పోశాడు. ఆర్ఐ బిల్లు అడగగా రూ.652 బిల్లు ఇచ్చాడు. దీంతో అనుమానం వచ్చి తన బిల్లుకంటె ముందు బిల్లు తీయమని అడగగా వెంటనే రెండు వందల తీసి రిటర్న్ ఇచ్చాడు. ఇదేంటని ఆర్ఐ ఆ వర్కర్‌ను ప్రశ్నించగా మీకంటే ముందు వేరే అతడికి రూ.200ల పెట్రోలు పోశాను, ఆ రీడింగ్‌తో కలిపి మీకు పెట్రోల్ కొట్టానని చెప్పి తప్పించుకున్నాడు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆర్ఐ తెలిపాడు.

ఘనంగా గ్యార్మీ పండుగ


గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్, బీఆర్ఎస్ నాయకుడు సిద్ధార్థ

మిర్యాలగూడ : పట్టణంలోని హైమద్‌పురలో కుల మతాలకు అతీతంగా ఆదివారం కాలనీ ప్రజలు గ్యార్మీ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థలు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎ.గయాజ్, సమీఖాద్రి, సలీం, జుబేర్, వాహిద్, తాహేర్, ముజీబ్, జాహెద్, గౌస్, జుబేర్, బషీర్, సలీం ఖాద్రి, వసీం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి సంబరాలు


దేవరకొండ : బాణసంచా కాల్చుతున్న చిన్నారులు


పెద్దవూర : బాణసంచా కాల్చుతూ ఆనందంగా గడుపుతున్న ప్రజలు

సాక్షి, నెట్‌వర్క్ : దీపావళి సంబరాలను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగ తో తమ ఇళ్లల్లో వెలుగులు నింపాలని కోరుతూ భక్తులు పలు ఆయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ప్రజలు ఇంటింటా తమ వాకిట్లో దీపాలు వెలిగించారు. అనంతరం టపాకులు పేల్చి ఆనందోత్సవాలతో పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆకాశమంతా రాకెట్లు చిమ్మిన విధంగా పూల వెలుగుతో నూతన శోభసంతరించుకుంది.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్‌యాదవ్ కుటుంబసభ్యులకు మున్సిపల్ మాజీ పాలకవర్గ సభ్యులు సోమవారం రూ.55 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థికసాయం చేసేందుకు సహకరించిన మాజీ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, జక్కుల వెంకయ్య, మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు తన్నీరు మల్లికార్జున్, యల్లావుల రాములు, జడ శ్రీనివాస్, తేజావత్ రవినాయక్, పుల్లయ్య, కాశయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణగౌడ్, రవి, కిరణ్, రాము, పిచ్చయ్య, బ్రహ్మారెడ్డి, శంబయ్య, ఉమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీలు

కోదాడఅర్బన్ : జాతీయ విద్యా దినోత్సవం, బాలల దినోత్సవం సందర్భంగా కోదాడలోని కేఆర్ఆర్ కళాశాల మైదానంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల నుంచి 12 జట్లు పోటీ పడగా తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ హుజూర్‌నగర్ జట్టు ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో రన్నర్‌గా గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్ చిలుకూరు గెలుపొందినట్లు నిర్వాహకుడు డాక్టర్ కొత్తపల్లి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా కోదాడ ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్, ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పోతుగంటి నాగేశ్వరరావులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో దోరకుంట అశోక్ లేల్యాండ్ బ్రాంచ్ మేనేజర్ ఎంవీ రమేష్, డాక్టర్ పార్థు, డాక్టర్ చైతన్యకుమార్, జింకల నవీన్, ఓరుగంటి నవీన్‌కుమార్, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

మర్రిగూడ : ఎన్నికల్లో వేసే ప్రతి ఓటు విలువైందని జైభీమ్ సాహో యూత్ అధ్యక్షుడు ఈద గిరీశ్వర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు ఈద రమేష్, ప్రభుదాస్, సురేష్, అభి, సందేశ్, కాశీ, వెంకటేష్, శివరాజ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆరు లీటర్ల నాటుసారా పట్టివేత

డిండి : డిండి గ్రామపంచాయతీ పరిధిలోని ఎడ్లగడ్డతండాలో సోమవారం పోలీసుల దాడుల్లో 6 లీటర్ల నాటు సారా పట్టుబడిందని ఎస్ఐ.సైదులు తెలిపారు. ఈ మేరకు నాటుసారా తయారీకి పాల్పడిన రమావత్ సంతోష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బాణసంచా దుకాణం సీజ్

కొండమల్లేపల్లి : నిబంధనలు ఉల్లంఘించి బాణసంచా విక్రయిస్తున్న కొండమల్లేపల్లికి చెందని వ్యక్తి బాణాసంచా షాప్‌ను ఆదివారం డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించగా వారు తనిఖీ చేసి మూసివేశారు. తిరిగి సోమవారం కూడా ఆ దుకాణంలోనే బాణ సంచా విక్రయించడంపై పలువురు అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఏడీఎస్‌ఓను వివరణ కోరగా ఖాళీ ప్రదేశంలో బాణసంచా విక్రయానికి మాత్రమే అనుమతులు ఇచ్చామని, జనావాసంలో బాణసంచా విక్రయించడంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక

చింతపల్లి : మండల పరిధిలోని హరిజనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దొంతం చంద్రశేఖరెడ్డి, రంజాన్, యాసిన్‌బాబా, ఖాలెద్, సర్వర్, ఫయాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

అడవిదేవులపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుడిలాగా పని చేయాలని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. అడవిదేవుపల్లి మండలంలో ఈనెల 15, 16వ తేదీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కటుంబ సభ్యులకు బాలుడు అప్పగింత



బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న రూరల్ ఏఎస్ఐ ఉమాపతిరావు

మిర్యాలగూడ టౌన్ : రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వేస్టేషన్ రోడ్డులో అనుమానస్పందంగా తిరుగుతున్న బాలుడిని సోమవారం స్థానికుల సమాచారం మేరకు రూరల్ పోలీసులకు అప్పగించారు. ఈ విషయం వాట్సాప్ గ్రూప్‌లో వైరల్ కావడంతో ఆ బాలుడి ఆచూకీ తెలిసింది. మిర్యాలగూడ మండలంలోని జంకుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మాలోతు తండాకు చెందిన మాలోతు లలిత మనుమడిగా గుర్తించారు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లడంతో రూరల్ ఎఎస్ఐ ఉమపతిరావు పూర్తి వివరాలను తెలుసుకోని బాలుడి కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో ఆ బాలుడి కుటుంబ సభ్యులు రూరల్ పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన పడిశల శ్రీను గుడిసె ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ సోమవారం కాలిపోయింది. దీంతో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనువాస్ రెడ్డి పడిశల శ్రీను ఇంటిని పరిశీలించిన తక్షణ సాయంగా రూ.5వేలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంగిలి శ్రీనివాస్, కోండల్, శంకర్, రాంబాబు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ కుటుంబానికి చేయూత


ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

కట్టంగూర్ : మండలంలోని పరడ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ రత్నం రవి ఇటీవల మృతి చెందాడు. సహచర డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆ గ్రామ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు లక్ష రూపాయలు సమకూర్చి మృతుడి కుటుంబసభ్యుల పేరిట పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పత్రాలను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు టేకుల శ్రీనివాస్, జీడీపల్లి లింగారెడ్డి, గణేశ్, సైదులు, నర్సిరెడ్డి, ఉపేందర్, వెంకన్న, సతీష్, లింగం యాదవ్, శేఖర్ పాల్గొన్నారు.